www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 11 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ప్రజల్లో చైతన్యం కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: సమాజంలో మార్పు రావాలని ప్రజలకు రక్తదానం గురించి అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్జిఒ హోంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ముందుగా కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూ సిగ్నేచర్ క్యాంపులో సంతకం చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాతల రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి రక్తదానం చేశారు. రక్తదానం అనంతరం డి.ఎం.అండ్‌హెచ్.ఓ. డాక్టర్ పెంచలయ్య నుంచి రక్తదాత ధ్రువీకరణ పత్రాన్ని ఆయన అందుకున్నారు. కార్యక్రమంలో , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న కమిషనర్

హక్కుల కోసం ఉధృత ఉద్యమాలు..!

కార్మికులు, ఉద్యోగులు, తమ హక్కుల కోసం ఉధృత ఉద్యమాలు సాగుతున్నాయి. జిల్లా వ్యాపితంగా అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు ప్రభుత్వాలతో ఢీ అంటే ఢీ అంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యోగులు, కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా చెదరక, బెదరక పోరాటం సాగిస్తున్నారు. ఒకేసారి మూడు సంఘాలు ఉద్యమం చేయడంతో జిల్లా వ్యాపితంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాన్ని అణచి వేయాలని చేస్తున్న ప్రయత్నాలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతున్నారు.

- 30 రోజులకు అంగన్‌వాడీల సమ్మె
- 16 రోజులుగా మున్సిపల్ కార్మికులు
- 20 రోజులుగా సర్వశిక్ష అభియాన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజల కోసం నిరంతరం పనిచేస్తోన్న కార్మికులు, ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇప్పుడు తమ హక్కుల కోసం పిడికిలి బిగించారు. ప్రజా ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు అణిచివేయ డానికి నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. బెదిరింపులకు దిగుతూ దాడులకు పాల్పడింది. ఎన్నికలకు ముందు ప్రతి ఊరికి వెళ్లి హామీలిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి, గెలిచిన తరువాత మరిచిపోయారు. ఇప్పటి వరకు ఓపిక పట్టిన కార్మికులు, ఉద్యోగులు, ఉధృత పోరాటానికి సిద్ధమైన విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్ 12న అంగన్‌వాడీ వర్కర్లు, ఆయా పోరాటానికి దిగారు. జిల్లాలోని 12 ప్రాజెక్టుల పరిధిలో సుమారు 6 వేల మంది కార్మికులు ఉద్యమం నిర్వహిస్తున్నారు. కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు, పెన్షన్ అమలుచేయాలని, ఫేస్‌యాప్ రద్దు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని ఉద్యమం నిర్వహిస్తున్నారు. ఎవరికి ఎక్కడా ఇబ్బందులు కలగకుండా 12 ప్రాజెక్టుల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్ వద్ద నిరసన, ర్యాలీలతో జిల్లా వ్యాపితంగా అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ప్రతి రోజూ ఇంటి నుంచి తమ నిరసన తెలుపుతున్నారు. అంగన్‌వాడీ ఉద్యమానికి భయపడిన ప్రభుత్వం ఎస్మా ప్రయోగం చేస్తుంది. ఈనెల7న బెదిరింపులకు దిగింది. ప్రస్తుతం నోటీసులు అందిస్తున్నారు. ఏం జరిగినా అదరం, బెదరం అంటూ అంగన్‌వాడీ వర్కర్లు, కార్మికులు నిర్వహిస్తున్న పోరాటం ఎందరికో స్ఫూర్తినిస్తుంది. మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 26న ప్రారంభమైంది. ప్రస్తుతం 16 రోజులకు చేరింది. కార్మికులను పర్మినెంట్‌చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని ఉద్యమం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీలు సాగుతున్నాయి. కార్మికుల సమ్మెతో నెల్లూరు నగరం అధ్వాన్నంగా తయారైంది. పారిశుధ్యం పూర్తిగా దెబ్బతింది. కార్మికుల సమ్మెకు ప్రజలు మద్దతు ఇస్తున్నారు. ఎవరూ చేయలేని పని చేస్తున్న మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదు. ప్రభుత్వం పోటీ కార్మికులను దింపాలని చూసినా కార్మికులు బెదరలేదు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు ఆశాలు, ఉపాధ్యాయులు పోరాటాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ఉద్యమాన్ని అణిచి వేయాలని చేస్తున్న ప్రయత్నాలు తిప్పికొడుతున్నారు. ఈ సమ్మెను ప్రభుత్వం పరిష్కరిస్తుందా, ఏం చేస్తుందోనని ప్రజలు గమనిస్తున్నారు.



దీక్షల్లో కూర్చున్న అంగన్‌వాడీలు



నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి కందుకూరు 26,27వ వేలం కేంద్రాలలో పొగాకు కంపెనీ ప్రతినిధులతో ఏర్పడిన రైతు క్షేత్ర మిత్ర బృందం బుధవారం పర్యటించింది. కందుకూరు 26 వేలం కేంద్రం పరిధిలోని పొన్నలూరు, సింగరబొట్ల పాలెం,ముప్పాళ్ల, వెల్లటూరు 27 వ వేలం కేంద్రం పరిధి లోని నరదలపల్లి, మోపాడు,సింగమనేని పల్లి గ్రామాల్లోని పొగాకు తోటలను, క్యూరింగ్ బారన్ లను పరిశీలించారు. పొగాకు రైతులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని తగు సూచనలు చేశారు. పొగాకు తోటలో జరువైపుల సేద్యం చేసుకోవాలన్నారు. పొగాకు మల్లె ఎక్కువ ఉన్న తోటలలో పూత రాక మునుపే మల్లెను పీకి కాల్చివేయాలని తెలిపారు. కార్యక్రమం లో వేలం నిర్వహణాధికారి వైవి రామ్ మీనా, టంగుటూరు సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శ్రీ జి సిద్ధరాజు, ఐటీసీ మేనేజర్ శ్రీ జి వెంకటేష్, పోలిశెట్టి కంపెనీ మేనేజర్ శ్రీ ఏ రామాంజనేయులు, జీ పి ఐ మేనేజర్ శ్రీ ఉన్నం శ్రీనివాస్, కంపెనీ మేనేజర్ శ్రీ శ్రీనివాస రావు, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సెలవురోజుల్లో తరగతులు నిర్వహించడం తగదు

ప్రజాశక్తి-నెల్లూరు

సంక్రాంతి సెలవు దినాలలో తరగతులు నిర్వహించడం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీ హర్ష ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ సెలవు దినాల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి అని సెలవు దినాల్లో తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. గతంలో అనేకసార్లు విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా జిల్లాలోని విద్యాశాఖ అధికారులు కలుగజేసుకొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాల్లో కళాశాలలు ,స్కూల్ లు నడుపుతున్న విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా మొత్తం ఉద్యమిస్తామని తెలియజేశారు.

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తోన్న నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరుకుంది. బుధవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగన్ ప్రభుత్వం మొండి వైఖరి నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి ములుముడి బస్టాండ్ సెంటర్, చిన్న బజార్, పెద్ద బజార్ మీదుగా భారీ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, ఐద్వా నెల్లూరు నగర కార్యదర్శి కె.పద్మలు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు 16 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే వైసిపి ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. సలహాదారుల చేత చిలక పలుకులు పలికిస్తున్నారన్నారు. చేసిన వాగ్దానాలు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు ఆర్భాటంగా చేసిన హామీలు అమలు చేయాలని అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్లు, సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యుత్ కార్మికులు ఇప్పటికే సమ్మెబాట పడ్డారన్నారు. ఉద్యోగులకు మోసపూరితమైన హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించడంతోపాటు వాటిని అమలు చేయాలని కోరుతున్న ఉద్యోగులపట్ల నిర్లక్ష్యధోరణి అవలంభించడం సరికాదన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో చేసిన వాగ్దానాలు మరిచాడని అన్నారు. చేసిన వాగ్దానాలు అమలు కోసం అనేక రకాల ఆందోళనలు నిరసనలు విజ్ఞప్తులు చేసిన ఫలితం లేని పరిస్థితులలో నిరవధిక సమ్మెలకి కార్మిక వర్గం వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా స్పందించకుండా ఎస్మా ప్రయోగాలు, ఉద్యోగాల నుంచి తొలగింపు బెదిరింపు నోటీసులు జారీ చేస్తూ నియంత్రత్వ ధోరణి అవలంబిస్తున్నారన్నారు. కార్మిక వర్గ ఉద్యమాలను చూసిన ప్రభుత్వాలు చరిత్రలో కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన వైఖరి మార్చుకుని చేసిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని నిర్బంధాలను ప్రయోగించిన పోరాటం మరింత ఉధతం అవుతుందన్నారు. రాష్ట్రంలోని యావత్తు కార్మిక వర్గం, ప్రజానీకం పరిస్థితులలో గమనిస్తున్నదని భవిష్యత్తులో కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి ప్రజాదరణ కోల్పోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ, భాగ్యమ్మ, వజ్రమ్మ,సునీల్, లోకేష్, సుబ్బు, నాగేశ్వరరావు, మహేష్, వంశీ, కష్ణ, శ్రీనివాసులు, సురేంద్ర పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

హామీలు అమలు చేసి సమ్మె విరమింపచేయాలి

-రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకోని అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెను విరమింపచేయాలని, ప్రభుత్వం సమ్మె పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా నిర్బంధం చర్యలకు పాల్పడటం, అంగన్వాడీ కార్మికులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమంటూ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో 'ఎస్మా వద్దు.. జీతాలు పెంచండి' అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం వారి పై నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని, ఎస్మా చట్టా ప్రయోగాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సమస్యపై ఈనెల 13వ తేదీన నగరంలో పెద్ద ఎత్తున కార్మికులకు మద్దతుగా నిరసన ప్రదర్శన చేపట్టాలని ఆందోళనను ఉదతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు విటపు బాలసుబ్రమణ్యం ,సిపిఎం జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, సిపిఐ జిల్లా నాయకులు ఎస్.కె షాన్‌వాజ్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్ , కె. అజయ్ కుమార్ ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి. శ్రీరాములు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుఎం వి రమణ బీపీ నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హర్షనరేంద్ర, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్కే రషీద్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పౌర హక్కుల సంఘం నాయకులు పి శివశంకర్ యుటిఎఫ్ నాయకులు పి బాబు రెడ్డి ఎస్ నౌ కోటేశ్వరరావు చలపతి శర్మ, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ డివిజన్ కార్యదర్శి బత్తల కష్ణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నైపుణ్యాలే విద్యార్థి బంగారు భవితకు మార్గదర్శకం

ప్రజాశక్తి-కందుకూరు+ ఇంజినీరింగ్ విద్యార్థులు సాఫ్ట్ వేర్ లాంగ్వేజెస్ లో కనీస నైపుణ్యాలు సాధిస్తే ఉద్యోగాలకు కొదవలేదని మైక్రాన్ కంపెనీ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సందీప్ వెల్లడించారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో గత వారం రోజులుగా డీ- కోడ్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 3వ సంవత్సరం ఇసిఇ,ఇఇఇ విద్యార్థులకు జరుగుతున్న కార్యశాల (వర్క్ షాప్) ముగింపు కార్యక్రమంలో ముఖ్య విశ్లేషకునిగా సందీప్ పాల్గొని సందేశమిచ్చారు. విఎల్ఎస్ఐ లో ప్రావీణ్యం సాధిస్తే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ తదితర 5-6 రెట్లు అధిక ప్యాకేజీ తో ఉద్యోగాలు మార్కెట్ లో లభ్యమవుతున్నాయన్నారు.వర్క్ షాప్ నిర్వాహకులు దత్తాత్రేయ మాట్లాడుతూ గత వారం రోజుల్లో విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను రోజు 30 నిమిషాలు సమీక్షించుకుంటే ఏ కంపెనీ ఇంటర్వ్యూ నైనా సులభతరంగా ఎదుర్కొని ఉద్యోగానికి అర్హత సాధించవచ్చని అభయమిచ్చారు.



మాట్లాడుతున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సందీప్

సాధారణ విద్యార్థులకు అసాధారణ శిక్షణ:-

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ సాంకేతిక సంచాలకులు డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను సైతం నైపుణ్యాలలో అసాధారణంగా తీర్చిదిద్ది ఉద్యోగ పత్రం డిగ్రీకి జత చేయడం తమ లక్ష్యమన్నారు. విద్యా బోధనలో కూడా ఆధునిక విధానాలను సమకూర్చడంలో భాగంగానే వ్యయ ప్రయాసలకోర్చి ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో డిగ్రీలు పొంది ఉద్యోగం పొందలేక ఖాళీగా ఉన్న వారికి కూడా షార్ట్ టర్మ్ ఉచిత శిక్షణతో ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత "ప్రకాశం అటానమస్"కే దక్కుతుందన్నారు. కాలేజీ అకడమిక్ ఇన్చార్జి ఎస్ఎం మీరవాలి వర్క్ షాప్ నిర్వాహకునిగా వ్యవహరించారు.

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు+విప్పగుంట రోడ్డులో నివసిస్తున్న పేదలకు జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బుధవారం చీరలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో దివ్యాంగ సేవా సమితి ప్రెసిడెంట్ చనమాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.





శ్రీవివేకాలో ముందస్తు సంక్రాంతి సంభరాలు


ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో బుధవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రకరకాల కలర్స్ తో కళాశాల ప్రాంగణం మొత్తం రంగులతో నింపారు.ఈ పోటీలో పాల్గొన్న వారికి మొదటి,రెండవ,మూడో బహుమతులు నిర్ణయించి వారికి కళాశాల తరపున ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ముగ్గులు పోటీలో పాల్గొని చాలా అందంగా ముగ్గులు వేయడం, సంక్రాంతి సంబరాలు ముందుగా కళాశాలలో భోగి మంటలు గొబ్బెమ్మలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థలకు గర్వకారణం అని కొనియాడారు.ఈ వేడుకల్లో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కందుకూరు: సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న జె సిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ రక్త దాతలను అభినందించారు. అన్ని దానాల్లోకీ రక్తదానం ప్రాముఖ్యమైనదని తెలిపారు.అదేవిధంగా రక్త దానం చేయడం కోసం యువత ముందుకు రావాలని రక్త దాతలు ప్రాణం పోసిన వారితో సమానం అన్నారు. భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ జరగనున్న సందర్భంగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా రక్త దాతలు మున్సిపల్ కమిషనర్ మనోహర్, సచివాలయం కన్వీనర్ దేవిశెట్టి రాజేష్, వాలంటీర్ జంగిలి సుబ్బారావు తదితరులకు ధవ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్, డీఎల్ డిఓ పద్మావతి, మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సచివాలయం కన్వీనర్ భోగిశెట్టి దత్తాత్రేయ, రెడ్ క్రాస్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలకు విశేష స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు+భారత ప్రభుత్వం (యువజన వ్యవహారాలు, క్రీడ మంత్రిత్వ శాఖ) నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వకత్వ పోటీలు (అభివద్ధి చెందిన భారతదేశం2047) అంశంపై నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ పోటీలకు యువత నుంచి విశేష స్పందన కనిపించింది. ఈ పోటీలల్లో అత్యంత ప్రతిభను చూపిన అగస్త్య ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో ప్రతిభను కనపరిచిన వారిని రాష్ట్రస్థాయిలో జరుగు వక్తృత్వ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి విజేతకు లక్ష రూపాయలు ద్వితీయ స్థానానికి 50 వేల రూపాయలు తతీయ స్థానాలలో ఇద్దరికీ 25 వేలు చొప్పున బహుమతులు అందజేయడం జరుగుతుందని జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి తెలియజేశారు.



స్టేడియం ప్రారంభం.

ప్రజాశక్తి-పొదలకూరు: మండలంలోని చుట్టుపక్కల గ్రామాల క్రీడాకారుల దశాబ్దాల నాటి కల సాకారం కాబోతుంది. సుమారు 80 లక్షల రూపాయలతో అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకున్న స్టేడియంను శుక్రవారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించనున్నారు. సుమారు 11 ఎకరాల ఆట స్థలంలో స్టేడియం, పెవిలియన్, విశ్రాంతి గదులు, టాయిలెట్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు అన్ని వసతులు కల్పించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని వైసీపీ నాయకులు కోరారు.



మృతుడు రమేష్

రమేష్ సేవలు మరువరానివి

ప్రజాశక్తి-పొదలకూరు: సర్వేపల్లి నియోజకవర్గ దళిత నాయకుడు గంధం రమేష్ మతి పై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మరుపూరుకు చెందిన రమేష్ తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పని చేశారని తెలిపారు.రమేష్ అకాల మరణం బాధాకరం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు టి. మస్తాన్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జున నాయుడు, కె. వెంకటేశ్వర్లు నాయుడు, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పి. వెంకటరత్నం నాయుడు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు గంధం రమేష్ అకాల మతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల రిలేదీక్షలు



నెల్లూరులో



కందుకూరులో

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించినా, విధుల నుంచి తొలగించినా హామీలకు పరిష్కారం లభించేటంత వరకు పోరాటం ఆగదని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం చేస్తున్న దీక్షలకు సంఘీభావంగా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేస్తోన్న రిలే దీక్షలు మంగళవారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో నెల్లూరు అర్బన్, కావలి, కోవూరు ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు. 5వ రోజు అంగన్‌వాడీలు విజయమ్మ, ఎల్.వి.శేషమ్మ, అనిత, విజయలత, ధనలక్ష్మి, నెహరున్నీసా, బుజ్జమ్మ, రాజేశ్వరి, వజ్రమ్మ తదితరులు దీక్షలు చేపట్టారు. దీక్షల్లో కూర్చున నాయకులు సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా 4వ రోజు రిలే దీక్షల్లో కూర్చున్న వెంకటాచలం అంగన్‌వాడీ కార్యకర్తలు సిహెచ్ ఉమా, టి.కామాక్షి, ఎం.శేషమ్మ, స్వర్ణలతలు ఇందుకూరుపేట ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలు ఎ.సుగుణమ్మ, ఎం.పద్మమ్మ, బి.రాధిక, డి.గీతాదేవి, సృజన, మస్తానమ్మలు నిమ్మరసం అందజేసి దీక్షలను విరమింప చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొని ఎస్మా చట్టం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, నగర అధ్యక్షులు జి.నాగేశ్వరరావు ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావులు మాట్లాడుతూ ఎస్మా చట్టాన్ని ఎటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అమలు చేస్తుంది, ఆ చట్టం పరిధి ఎంత వరకు ఉంటుందో, ఏయే ప్రభుత్వ విభాగాలు వస్తాయో అంగన్‌వాడీలకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండాప్రసాద్, గోని దయాకర్, గండవరపు శేషయ్య, అల్లాడి గోపాల్, పలువురు నాయకులు పాల్గొని అంగన్‌వాడీ దీక్షలకు సంఘీభావం తెలియజేశారు.

ప్రజాశక్తి-కందుకూరు

అంగన్‌వాడీ ఆందోళన 30వ రోజుకు చేరుకుంది. ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం మండలాల వర్కర్లు హెల్పర్లు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన అంగన్వాడీలు భయపడేది లేదని, అంగన్వాడీల పోరాట పటిమకు ప్రభుత్వం దిగిరాక తప్పదనిహెచ్చరిక చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జి వి బి కుమార్ కూడా ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంద్రావతి గుడ్లూరు ,లింగసముద్రం సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె పద్మజ బీమార్తమ్మ, సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మజ, ఎం. పద్మ, డి.రమాదేవి, బి. మార్తమ్మ కామాక్షి ప్రసన్న, ఎస్‌కె అమీర్నిసా, కష్ణకుమారి, సిహెచ్ రమాదేవి, ప్రభావతి, కోటేశ్వరి, కుమారి, బి వరలక్ష్మి, ఎస్.కె షాహిన, ఆర్ సుమ, జి. ఎస్తేరమ్మ, కే, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి-రాపూరు

అంగన్‌వాడీ కార్మికులు 30వ రోజు సమ్మెలో భాగంగా రాపూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా కొనసాగుతుంది... ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కనీస వేతనం రూ.26వేలు పెంచాలని గ్రాట్యూటీ అమలు చేయాలని, టిఏ,డిఏ, బిల్లులను వెంటనే ఇవ్వాలని ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలనిరిటైర్డ్ అయిన తర్వాత సగం పెన్షన్ ఇవ్వాలని న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని తెలియజేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు, ప్రమీలమ్మ, జయసుధ, సుజాత, లక్ష్మి, వరలక్ష్మి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు

న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తోన్న సమ్మె బుధవారం 22వ రోజు కు చేరుకుంది. సమ్మె ప్రారంభానికి ముందుగా మంగళవారం రోజు అనకాపల్లి జిల్లా మునగపాడు మండలంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నటువంటి వాసుదే వరావు మరణించడంతో ఆయన చిత్ర పటానికి బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ నివాళులర్పించారు. అనంతరం జెఎసి నాయకులు మాట్లాడుతూ అధికారులు ఎన్ని బెదిరింపులు బెదిరించి నప్పటికీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినప్పటికీ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. 22 రోజుల నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమగ్ర శిక్ష అనేటువంటిది ప్రాజెక్టు లేక సొసైటీ అనేటువంటి దానికి రాష్ట్ర జిల్లా అధికారులు స్పష్టతనివ్వాలని కోరారు. ఇది సొసైటీ అని గతంలో జీఓలు రిజిస్ట్రేషన్లు జరిగి ఉన్నాయని ఉద్యోగులు ఆరోపించారు. ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులు బెదిరింపులు ఏ మాత్రమూ ఆగడం లేదు రోజుకు రోజుకు వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. ఉద్యోగులను బెదిరించడానికి చూపించే అంత శ్రద్ధ అదే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చూపటానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇప్పటికే ఏడుగురు చనిపోయారని, ఈ అధికారుల ఒత్తిడి వల్ల ప్రభుత్వాల ఒత్తిడి వల్ల మరే ఉద్యోగి కైనా ఇబ్బంది కలిగితే అందుకు ప్రభుత్వం, ఈ అధికారులే బాధ్యత వహించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు కూడా సమ్మెను కొనసాగిస్తామని ఉద్యోగులందరూ తేల్చి చెప్పారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం కూడా చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు



నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

అన్ని రంగాల్లోనూ ఉదయగిరిని అభివృద్ధి చేస్తా..



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో గొల్లపాలెంలో బాబు షురిటీ భవిష్యత్కు గ్యారెంటీ ప్రజాదీవెన యాత్రను మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను తీర్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలోని డ్రెయినేజీ వ్యవస్థ తాగునీరు కోసం టెండర్లు పిలిచామని వాటిని జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. నన్ను నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం పట్టణానికి చెందిన సుమారు 30 బెస్త కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బొల్లినేని రామారావు విజయం కోసం తమవంతు కృషి చేస్తామని బెస్త కుటుంబాలు హామీనిచ్చాయి. అలాగే గొల్లపల్లికి చెందిన వైసిపి నాయకులు పెద్ద వెంకటయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, గుడూరు వెంకటేశ్వరరావు, ఓబుల్‌రెడ్డి, నల్లిపోగు రాజా, నరసింహులు, ఖాన్ సా, మా బాషా, మేస్త్రి వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు సంధాని, మేస్త్రి గణ, టిఎన్ఎస్‌యు శివ, తిరుపతయ్య, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలేరమ్మ విగ్రహాన్ని దర్శించుకున్న వంటేరు



ప్రజాశక్తి-జలదంకి : కావలి మాజీ ఎంఎల్‌ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణక్రాక గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ తల్లి జాతరలో వేణుగోపాల్ రెడ్డి పాల్గొని పోలేరమ్మని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వంటేరుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ ఉదయగిరి, కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, ప్రతి కుటుంబానికి అభివృద్ధి జరగాలని, పాడిపంటలు శస్యశ్యామలంగా ఉండి రైతులంతా ఆనందంగా గడపాలని కోరుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వంటేరు రావడంతో ఆలయానికి వచ్చిన భక్తులంతా ఆప్యాయంగా పలకరించారు. వంటేరు సేవలపై అభినందనలు తెలిపారు.

టిడిపికి అపూర్వ అదరణ



ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీకి ప్రజలలో అపూర్వ ఆదరణ హారతులతో మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నివాసంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా.. ఏ ఇంటికి వెళ్లినా.. ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. తాత్కాలిక పథకాలతో తమకు ఎటువంటి లాభం లేదని నిత్యావసర వస్తువులు కరెంటు బిల్లు బస్ ఛార్జీలు విపరీతంగా పెంచారని కల్తీ మద్యంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అలాగే తమ పిల్లల భవిష్యత్తుకు ఎటువంటి ఉద్యోగాలు లేవని వాపోతున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కేవలం వంద రోజుల్లోనే వైసిపి ప్రభుత్వం పతనం కాబోతుందని రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని 160 స్థానాలో చంద్రబాబు నాయుడు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

జెఎన్‌టియు స్థాయిలో విట్స్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కావలి : విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ చదివిన అడపాల వెంకట సాయిశృతి తన గ్రాడ్యుయేట్ పట్టా పొందే నేపథ్యంలో రాసిన పరీక్షలలో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమురాలిగా నిలిచారు. ఆమె మార్కులను గుర్తించిన జెఎన్‌టియు స్నాతకోత్సవంలో 6వ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుమీదుగా బంగారు పతకం అందజేశారు. ఈ సందర్భంగా సాయిశృతి మాట్లాడుతూ తాను ఈ పురస్కారాన్ని సాధించడం వెనుక తన కృషితో పాటు, తమ అధ్యాపకుల మార్గదర్శకత్వం, తోడ్పాటు ఎంతగానో ఉందని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన తమ విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ "దత్తాత్రేయ శర్మ, డాక్టర్ " సురేష్ కుమార్, చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకడమిక్ చైర్మన్ డాక్టర్ "ప్రత్యూషరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : కేంద్ర ప్రభుత్వం అందించిన పథకాలపై గ్రామాల ప్రజలకు మండలస్థాయి అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని గండిపాలెంలో వికసిత్ భారత్ కార్యక్రమంను మండలస్థాయి అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు అందిన పథకాలను వివరించారు. మరికొన్ని పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ గొల్లపల్లి కల్పన, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, తోట శ్రీనివాసులు, గండి పాలెం ప్రథమ సచివాలయ కల్పన, ఎపిఒ శ్రీనివాసులు, ఎపిఎం ఖాజా రంతుల్లా, కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, నెల్లూరు వెంకటసుబ్బయ్య, నారాయణ పాల్గొన్నారు.

2024లోనూ జగన్ ప్రభుత్వం ఖాయం



ప్రజాశక్తి-నెల్లూరు : అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నన్నపురెడ్డి పెంచల్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని రేబాలవారి వీధిలో ఉన్న ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంగన్‌వాడీ, పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని ఆయన వివరించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని ఆర్‌డిఒ మధులత పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శేషర్తన్న, డాక్టర్ అన్నాలు బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మధులత మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరు ప్రాణాలు కాపాడినవారవుతారు. సూపరింటెండెంట్ శేషార్తన్న మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు, ఆర్ఎంఒ ఉషారాణి, ఎన్‌జిఒ సంఘం నాయకులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసులు కుటుంబానికి బొల్లినేని పరామర్శ



ప్రజాశక్తి-కలిగిరి : జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాని టిడిపి నాయకులు వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వంగల్లు శ్రీనివాసులు తండ్రి ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని బుధవారం మాజీ ఎంఎల్‌ఎ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బుజ్జం కృష్ణారెడ్డి, ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు నల్లా కొండయ్య, రావులపల్లి సర్పంచ్ వెంగళ నాయుడు, భోగవరపు వేణు, కాకు మహేష్, ఉషా, మాల్యాద్రి, ప్రసాదు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో ప్రజలు కోరిన మేరకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం 21వ వార్డు పరిధిలోని ఉలవలపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.4.50లక్షలతో మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి వార్డు పర్యటనలో తమ దృష్టికి వచ్చిన రోడ్డు సమస్యను తెలియజేస్తే, వెంటనే రోడ్డు పనులను మంజూరు చేయించారన్నారు. ఆయనవెంట స్థానిక నాయకులు ఉన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసనలు



అనంతసాగరంలో...

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు 30వ రోజు చేస్తున్న సమ్మెలో ఒంటికాలిపై నిలబడి దండాలు పెడతా తమ సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం పెంచి, గ్రాడ్యూటీ అమలు చేయాలని అంగన్‌వాడీలు వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీల సమస్యలు, వేతనాలు పెంచేవిధంగా చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా అంగన్‌వాడీలతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక రాష్ట్రాల్లో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు పెంచి గ్రాడ్యుటీని కూడా అమలు చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కనీస వేతనం పెంచే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, నూర్జహాన్, సుబ్బమ్మ, భాగ్యమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తామంటూ బెదిరింపులకు దిగుతోందని, ప్రభుత్వం చర్యలను తీవ్రంగా నిరసిస్తూ అంగన్‌వాడీలకు మద్దతు తెలియజేస్తున్నట్లు జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం నాయకులు కొప్పోలు దేవిడ్‌రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 29 రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రధాన కార్యదర్శి రాధమ్మ, రమణమ్మ, షకీలా, విజయమ్మ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల మద్దతు

ప్రజాశక్తి-కందుకూరు : అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని సమ్మె శిబిరం వద్దకు వచ్చి యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాగయ్య ,వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో దండే రవికుమార్, నాగేశ్వరరావు, సుధాకర్,శివ నాగబాబు,సుబ్బారావు, కార్మికులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీలు 30వ రోజు బుధవారం ఒంటికాలిపై నిలబడి తమ సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. బుధవారం స్థానిక సిడిపిఒ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య పాల్గొని ఆయన మాట్లాడారు. 30రోజులుగా ఆందోళన చేపడుతుంటే ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జిఒ రెండును ఎస్మా చట్టం తీసుకురావడం ఒత్తిళ్లకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీలకు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిచో అంగన్‌వాడీల విశ్వరూపం చూడాల్సి వస్తుందని, మహిళలు ఆగ్రహించిన ఎన్నో ప్రభుత్వాలు కూలాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, చాంద్ బేగం, రమాదేవి, హరి నారాయణ, రత్తయ్య, కోడె రమణయ్య, ఫర్దిన్ భాషా, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని మందలపువారి కొష్టాలు, చల్లావారి కొష్టాలు, బిలాల్ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో బాబుష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. అభివద్ధి అంటే అప్పులు తెచ్చి పంచడం కాదు. అప్పులు చేయడంలో జగన్ రికార్డు బ్రేక్ చేశారు. ఆదాయాన్ని సష్టించి, రాష్ట్రాన్ని మళ్లీ పరుగులు పెట్టించగల సత్తా చంద్రబాబు నాయుడుకే ఉంది. జగన్మోహన్ రెడ్డి కి పరిపాలన చేతకాదని ప్రజలు ఎప్పుడో తేల్చేశారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీని ప్రజలు బాదడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు ఘట్టమనేని సుబ్బారావు, చల్లా సురేష్, మందలపు గోపి, బోయపాటి శ్రీనివాసరావు, సయ్యద్ జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, కరీముల్లా, వడ్లమూడి చెంచునారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పొగాకు బోర్డును సందర్శించిన చైర్మన్

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డును బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్ బుధవారం సందర్శించి పొగాకు రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పొగాకు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులు పొగాకు పంట పండించే ఖర్చు వీలైనంత తగ్గించుకోవాలని బ్యారెన్లు, పొలం కౌలు అధికంగా చెల్లించడం వల్ల నష్టాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు మంచి వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడి మరియు నాణ్యమైన పొగాకును పండించాలని, పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమం కోసం కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుందని, గత సంవత్సరం నుండి పొగాకు సూరను వేలం కేంద్రాల్లోనే కొనుగోలు జరుగుతుందని రైతులకు పొగాకు అమ్మకాల నగదును 8వ రోజు వారి అకౌంట్లో జమవుతుందన్నారు. పొగాకు రైతులకు కావాల్సిన అనేక ఇన్‌పుట్స్‌ను సబ్సిడీ రూపంలో అందిస్తుందని తెలియజేశారు. ఆయన డి.సి.పల్లి, గుండె మడకలలోని పొగాకు పంటను, క్యూరింగ్‌ను పరిశీలించి రైతులకు పొగాకు పంట ప్రస్తుతం పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, రైతు సంఘం నాయకులు నర్సప్ప నాయుడు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : గ్రామాల్లోని ప్రజలను ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా మండలవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని ఎపిఒ సునీల్ కుమార్‌ను సిపిఐ రైతుసంఘం మండల కార్యదర్శి గంగినేని నారాయణ కోరారు. మండలంలో వ్యవసాయ పనులు చివరి దశలో ఉన్నాయని సంక్రాంతి వెళ్లిన వెంటనే ఆయా గ్రామాల్లో పనులు చేపట్టాలన్నారు. పనులకు వెళ్లే వారి పేర్లు తప్పులుగా ఉన్నాయని, పేర్లు సరిచేసి, కొత్తగా ఉపాధి పనులకు వెళ్లే వారి పేర్లను నమోదు చేసి పని దినాలు కల్పించాలన్నారు. సిపిఐ ఇర్లపాడు శాఖ కార్యదర్శి చందలూరి పుల్లయ్య, రైతు సంఘం నాయకులు చాగం పాపిరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో బుధవారం సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు, బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రత్నమ్మ ఫౌండేషన్, అధ్యక్షులు ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌బాషా, ప్రధానోపాధ్యాయులు ఎన్.శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, గంగపట్నం సురేంద్ర పాల్గొన్నారు. ప్రతినెలా ఇటువంటి మంచి కార్యక్రమం చేస్తున్న సంయుక్త సేవాసంస్థకు అభినందనలు తెలియజేశారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-కావలి రూరల్

మున్సిపల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 16వ రోజు బుధవారం కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో 16 అంకెలతో నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులు 16 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోవడం చాలా అన్యాయమని ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన పర్మినెంట్ హామీని పారిశుధ్య కార్మికులు అమలు చేయమని అడుగుతున్నా, అమలు చేయకుండా నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరించినందు వల్ల విసిగి వేశారిన కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారన్నారు. ప్రభుత్వం సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం చర్చల పేరుతో ఆలయాపన చేస్తుందని ఇలా కార్మికులపై వ్యవహరిస్తే ప్రభుత్వంపై కార్మికులు విశ్వాసం కోల్పోతారని అప్పుడు అసలకే ముప్పు ప్రభుత్వానికి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకూ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడుదల మహేష్, ఒంగోలు రమేష్, పర్సు జేమ్స్, కె.బాబు, క్రాంతి కుమార్, శెట్టిపల్లి మాలకొండయ్య, అనురాధ, చిన్నమ్మ, రాజేశ్వరి, వెంకమ్మ, శైలమ్మ, రాజ్యలక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.



కందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాటను కూడా అమలు చేయకుండా సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం కార్మికులతో ఎక్కువ పనులు చేయించడం దుర్మార్గమని ప్రశ్నించారు. జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, రూబెన్, చెన్నకేశవులు, గురవయ్య, చిన్నబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చూపుతున్న మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్మికులు కోలన్నలతో వినూత్నంగా బుధవారం స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్లో సమ్మెను కొనసాగించారు. సమ్మె శిబిరం వద్ద చేపట్టిన కోలన్న నత్యం ప్రజలను ఆలోచింప చేసింది. తమ సమస్యలు పరిష్కారం కోసం తమ పనులను సైతం పక్కన బెట్టి రోడ్డెక్కిన దుస్థితి ప్రజలకు అర్థమయ్యేలా సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద మోహన్, సిఐటియుసి నాయకులు ఎస్.ఎ.గౌస్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాని రమణమ్మ, పులి నాగేశ్వరరావు, మెండా మహీంద్రా, సిఐటియు మున్సిపల్ నాయకులు దార్ల శేషమ్మ,ఎద్దు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీమా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ క్లాస్ -1 ఫెడరేషన్ ఎన్‌ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యుఐ - ఎల్ఐసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాయింట్ ప్రెట్ ఇచ్చిన పిలుపుమేరకు ఆత్మకూరు బీమా ఉద్యోగులు ఒక గంట 12-30 నుండి1-30 వరకు వాక్ అవుట్ సమ్మె చేపట్టారు. ఎల్ఐసిలో వేతన సవరణ వెంటనే చేపట్టాలని, అన్ని తరగతుల రిక్రూట్మెంట్ వెంటనే జరపాలని, నూతన పెన్షన్ స్కీం కవర్ అవుతున్న ఉద్యోగులకు యాజమాన్యం చెల్లించే కంట్రిబ్యూషన్ 10 శాతం - 14శాతం పెంచాలని, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆత్మకూరు బ్రాంచ్ అధ్యక్షులు శ్యామ్‌ప్రభాకర్, కార్యదర్శి ఎ వి రమణయ్య తెలిపారు. ఎల్ఐసి యాజమాన్యం మొండి వైఖరి విరినాడాలని వారు కొనియాడారు. కార్యక్రమంలో బ్రాంచ్ బీమా ఉద్యోగుల సంఘం ట్రెజరర్ టి.రమేష్, రమాదేవి, ప్రవీణా, క్లాస్-1 అధికారులు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, బ్రాంచ్ ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.



సమ్మె చేపడుతున్న ఎల్ఐసి ఉద్యోగులు


ప్రజాగొంతుక 'ప్రజాశక్తి' : మావులూరు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ "ప్రజా గొంతుక"గా ప్రజాశక్తి దినపత్రిక పనిచేస్తుందని వైసిపి మండల అధ్యక్షులు, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోపరేటివ్ బ్యాంక్ సిబ్బందితో కలిసి 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, కైలాసం శ్రీనివాసులరెడ్డి, లేబూరు వెంకురెడ్డి, కో-ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి రూరల్ : ప్రజాశక్తి 2024 నూతన క్యాలెండర్‌ను బుధవారం జెడ్‌పి హైస్కూల్ గ్రౌండ్‌లో తహశీల్దారు మాధవ రెడ్డి, ఎంపిడిఒ ఎ.వి.మోహన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశక్తి గత 43 సంవత్సరాలు నుండి అధికారులు, ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి చెందాలని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ కిరణ్ కుమార్, కోఆర్డినేటర్ చిరంజీవి, రాజ్యలక్ష్మి, చంద్రిక, రమాదేవి,గౌస్య,భారతి, సచివాలయ అడ్మిన్లున్నారు.



వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో పలు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 25 వలంటీర్ పోస్టులకు ఎంపిడిఒ శ్రీదేవి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరగా 27మంది దరఖాస్తు చేసుకున్నార న్నారు. బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూ లో 17మంది అభ్యర్థులు హాజరు కాగా, అర్హులైన అభ్యర్థులు త్వరలో విధులలో చేరేందుకు సమాచారం అందిస్తామన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు రెండో దశకు చేరుకుని బుధవారం మండలస్థాయి క్రికెట్ పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపిడిఒ నాగమణి ప్రారంభించారు. ఐదు రకాల క్రీడాంశాలలో నిర్వహిస్తున్న పోటీల్లో మునుపెన్నడూ లేని విధంగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సచివాలయ స్థాయి పోటీల్లో విజేతలు మండల స్థాయి పోటీల్లో తలపడుతున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, జిల్లా మైనారిటీ విభాగం సెక్రటరీ షేక్ మౌలాలి, ఎంఇఒ ధనలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతు యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల స్థాయిలో జరిగే పోటీలో గెలుపొందిన క్రీడాకారులను మేకపాటి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో బహుమతులను అందజేసి ప్రోత్సహించడం సంతోషదాయమని జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి డిగ్రీ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ సరైన ప్రోత్సాహం లేక ఎంతోమంది క్రీడల్లో ముందడుగు వేయలేక పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, జోనల్ నోడల్ అధికారి వెంకటయ్య, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎంఇఒ తోట శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ నాయకులు మట్ల.లక్ష్మయ్య, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో మండలస్థాయి పోటీలను బుధవారం ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. శారీరక మానసిక అభివృద్ధికి క్రీడలు దోహదపడుతాయని, యువత తప్పనిసరిగా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రోత్సాహం అందిస్తుందని, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిడిలు తిరుపతయ్య, షరీఫ్, కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వ్యాఖ్యతగా మహిమలూరు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ వ్యవహరించారు.

ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం జలదంకి జెడ్‌పి హైస్కూల్లో మండల స్థాయిలో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్‌లో 13 టీములు పాల్గొనగా సోమవరప్పాడు సచివాలయం టీము విజయం సాధించింది. అదేవిధంగా వాలీబాల్ పురుషుల విభాగంలో 11 టీములు పాల్గొనగా జలదంకి -సచివాలయం టీం విజయం సాధించింది. ఇక్కడ విజేతలైన టీములను నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ఎంపిడిఒ బి సింగయ్య తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి క్రీడా పోటీలను ఎంపిడిఒ చేవూరి శ్రీదేవి బుధవారం ప్రారంభించారు. మొదటి దశలో సచివాలయ పరిధిలోజరిగిన పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు. ఆ పోటీల్లో విజేతలుగా నిలిచినవారు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలను గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. వైసిపి మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, సర్పంచ్ కే దిలీప్, సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, వైసిపి నాయకులు చెన్నా రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో కబడ్డీ ఆడుతుండగా తిమ్మారెడ్డిపల్లికి చెందిన క్రీడాకారిణి షేక్ రిజ్వానాకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన క్రీడాకారిణిని అసుపత్రికి కుటుంబసభ్యులు తరలించారు. రాత్రి వేళలో కనీస సౌకర్యాలు లేకుండా ఆడుదాం ఆంధ్రా నిర్వహించడంపై గ్రామస్తుల మండిపడుతున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో స్థానిక రైల్వే గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలకు ముఖ్యఅతిథిగా కావలి ఆర్‌డిఒ శీనానాయక్, మండల ప్రత్యేక అధికారి పరిమళ హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ శీనానాయక్ మాట్లాడుతూ బోగోలు క్రీడాకారులు జిల్లాలో ప్రథమ స్థానానికి రావాలని ఆకాంక్షించారు. ఈ క్రీడల్లో ఎంపిడిఒ వెంకటసుబ్బారావు, తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంఇఒ నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి పరిమళ, పిడి నరసింహారావు, వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు. విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను సర్పంచి గందూరి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గందూరి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, వలంటరీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగంలోని స్థానిక జెడ్‌పి హైస్కూల్లో ఉన్న క్రీడా మైదానంలో ఎంపిడిఒ గోపి ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఆయన ముందుగా వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం వాలీబాల్ ఆటను ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో ఎంఇఒలు జానకిరామ్, మల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు : దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఉద్యోగులు భోజన విరామ సమయానికి ముందు ఒక గంట సమ్మె చేశారు. 17 నెలలుగా అపరిష్కృతంగా ఉన్న వేతన సవరణలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగులకు వేతన సవరణ పూర్తి కాగా, ఎల్ఐసి ఉద్యోగులకు ఇంతవరకు చర్చలు ప్రారంభించకపోవడం గర్హణీయమన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్ 14శాతం అమలు చేస్తుండగా ఎల్ఐసిలో మాత్రం 10శాతం అమలు చేయడం సరికాదన్నారు. క్లాస్-1 ఆఫీసర్ యూనియన్ నాయకులు గోపాలకృష్ణయ్య, డెవలప్‌మెంట్ ఆఫీసర్ యూనియన్ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి, మేనేజర్ ఫయాజ్, ఐసిఇయు నాయకులు సుందరబాబు, కృష్ణమోహన్, క్లాస్ వన్ నాయకులు ప్రసాద్‌రావు, మంజుల,శ్రీధర్,ఎస్థాని పాల్గొన్నారు.



టిఆర్ఆర్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కందుకూరు : టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సాధికారత విభాగం తరపున కళాశాలలో ముగ్గుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ , భోగిమంటలు మొదలగు కార్యక్రమాలు జరపడం జరిగింది.విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేటట్లు వేడుకలను నిర్వహించడం జరిగింది .కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం రవి కుమార్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా విద్యార్థుల కేరింతల మధ్య బుధవారం అద్భుతంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు సంక్రాంతి పర్వదినం విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. కళాశాల హిందీ అధ్యాపకురాలు పరుచూరి ఉష ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులచే రంగవల్లి ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మస్తాన్‌వలీ, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, బాబురావు, కాశీ రత్నం, హజరత్, అయ్యా రాజశేఖర్, శిరీష, మాధవి, కేథరిన్ చాముండేశ్వరి, అక్రమ్ ఆసిఫ్ అహ్మద్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

జివిఎస్ఎం కాలేజీలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు రంగ రంగ వైభవంగా నిర్వహించుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర్ బాబు మాట్లాడారు. అధ్యాపక, అధ్యాపకేతర, కళాశాల సిబ్బంది ఉన్నారు.

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 677 / 2020
Arbitration Case No.182/2019

M/s. **Shriram City Union Finance Ltd.,** Branch Office at Nellore-2, Represented by its GPA Holder - Award - Holder

Vs

1. **Sai Constructions,** Rep by its Managing Partner **V. Subbanaidu**
2. **V.Subbanaidu**
3. **V.Annapurna**
4. **A.Parameswara Rao** - J.Drs

Notice

To,
JDR-4. **A.Parameswara Rao,**
S/o **Venkateswarlu,**
D.No.26-3-2079/A, 8th Street,
Vedayapalem, Nellore, Nellore District.

పై నెంబరున అవార్డు హోల్డర్, 4వ జె.డి.ఆర్. అయిన మీ తాలూకా స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 (1A) నోటీసు నిమిత్తం **తే12-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

నూతన దుస్తులు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

జనహిత వాత్సల్య చిన్నారుల వద్దుల ఆశ్రమంలో కరోనా టైం నుంచి ప్రారంభించిన కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగులు, సేవా తత్పరత కలిగిన అందరి సహకారంతో వాత్సల్య ఆశ్రమంలోని 80 మంది అనాథ బిడ్డలకు కొత్త దుస్తులు డాక్టర్ షేక్ ఖాదర్ వల్లి అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ఖాదరవల్లి అడిషనల్ డిఎంహెచ్వో మాట్లాడుతూ తల్లి తండ్రి లేని బిడ్డలకు తల్లిదండ్రులు లాగా వ్యవహరిస్తూ నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకుని కొత్త బట్టలు అందజేయడం చాలా మంచి కార్యక్రమం అని, వాత్సల్యంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయడం, పలుసార్లు ప్రొవిజన్స్ అందజేయడం, విద్యార్థులకు మంచి బుక్స్, స్నాక్స్ అదే విధంగా, ఆశ్రమంలో వివాహాలు చేసుకుంటున్నవారికి గహౌపకరణ వస్తువులు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులు అని అన్నారు. చేజర్ల సుధాకర్ రావు ఏపీజిఇఎఫ్. జి ల్లా చైర్మన్ మాట్లాడుతూ ఈ ఆశ్రమంలోని విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది కార్పొరేట్ స్థాయిలో పోటీపడే విధంగా ఐఐటి ఎన్ఐటీల్లో కూడా సీట్లు పొందే విధంగా ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న యాజమాన్యం ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావును, సిబ్బంది మల్లికార్జున గిరిలను అభినందించారు. కార్యక్రమంలో ఉద్దేశించి ఎన్జీవో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్. ఆంజనేయ వర్మ, ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ కల్పం శ్రీనివాసులు, సేవా టీం నిర్వాహకులు పరిమళ, రిటైర్డ్ మహిళా ఉద్యోగ సంఘ నాయకురాలు ఆర్ ఇందిరా ప్రసంగించారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్ మస్తాన్, ఎ. కామేశ్వరి సునీత డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబలైజర్, ప్రవీణ్, బషీర్ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జనసేన, టిడిపి నాయకులు

కష్టాలు తీరాలంటే ప్రజా ప్రభుత్వం రావాలి

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

ఈ రాష్ట్రంలో కష్టాలు తీరాలంటే జనసేన, టీడీపీ ప్రజా ప్రభుత్వం రావాలని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో జనం కోసం జనసేన , బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు నెలల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర వైసీపీ పాలనలో అన్ని కష్టాలు, కన్నీళ్లే కనిపిస్తున్నాయన్నారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారని విమర్శించారు. కరెంటు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని పింఛన్లు రద్దు చేసిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. చెత్తకు కూడా పన్ను విధించిన దుర్మార్గపు ప్రభుత్వం ఈ వైసీపీదని అన్నారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు , టీడీపీ 11 డివిజన్ ఇంచార్జ్ నాగేంద్ర , జనసేన 11 డివిజన్ ఇంచార్జ్ సాయి సత్యేంద్ర , నగర కార్యదర్శి జీవన్ , తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే ఆటలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

క్రీడలను ప్రోత్సాహంచే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. మండలంలో బుధవారం నుంచి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడలు ప్రారంభమ య్యాయి. ఈ సందర్బంగా చిన్నచెరుకూరు హైస్కూల్లో ఎంపీడీఓ ప్రత్యూష రెడ్డి పర్య వేక్షణలో జరుగుతోన్న ఆడుదాం ఆంధ్రా క్రీడలను. ఎంపీపీ స్వర్ణలతతో కలసి శంకరయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక క్రీడా కార్యక్రమమే ఆడుదాం ఆంధ్ర క్రీడలని తెలిపారు. క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యా డ్మింటన్ డబుల్స్‌తో పాటు ఇతర సాంప్రదాయ



క్రీడాకారులు ఉన్న దృశ్యం

భారతీయ ఆటలు, యోగా, టెన్నికాయిట్ 3 కి.మీ మారథాన్ ఆడుదాం ఆంధ్రలో భాగంగా నిర్వహించ బడుతాయని తెలిపారు. గ్రామం, వార్డు సచివాలయం, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఈ పోటీలు నిర్వహించబ డతాయన్నారు. ఎంపీపీ స్వర్ణ లత మాట్లాడుతూ క్రీడాకారు ల్లో ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని క్రీడాకారులు సద్విని యోగం చేసుకోని, తమ ప్రతిభ ను చాటాలని ఎంపీపీ స్వర్ణలత సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, వ్యాయామ ఉపాధ్యా యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దోమలను నివారించరూ..

-అల్లాడుతున్న నగర ప్రజలు
-దోమల కడ్డీలకు పెరిగిన డిమాండ్

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

పగలంతా పని చేసి.. కాస్త విశ్రాంతి తీసుకుందామనుకుంటే దోమల బెడదతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మరో పక్క ముసిరిన ఈగలు, అపరిశుభ్రత వల్ల నగర ప్రజలు దుర్వాసనతో అల్లాడిపోతున్నారు. సక్రమంగా కునుకు కూడా తీయలేక సతమతమవుతూ ఈ బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా నగరపాలక సంస్థ కార్మికులు సమ్మె బాట పట్టారు. దీంతో చెత్త కుప్పలు రోడ్లపై కుప్పలుగా పేరుకు పోతున్నాయి. అక్కడక్కడ వాటిని తొలగించిన, కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ప్రదేశాలు దుర్వాసన వెదజల్లుతుండడంతో దోమలు, ఈగలు



విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో నగర ప్రజలు నరకయాతన పడుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఓ పక్క జలుబు దగ్గుతో అల్లాడిపోతున్న.. ఇటు దోమల వల్ల చికెన్ గున్యా, డెంగీ వంటి ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. దోమల నివారణకు అధిక ఖర్చు చేసి దోమల కడ్డీలపై ప్రజలు ఆధారపడుతున్నారు. వీటి వల్ల కూడా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని వైద్యులు తెలుపుతున్నారు. ఈ నగర ప్రజలకు దోమల బెడద నుంచి విముక్తి కలిగించేందుకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అండగా నిలబడి గెలిపిస్తాం..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

తెలుగుదేశం ప్రభుత్వంలో నారాయణ చేసిన సేవలు మర్చిపోలేదని గతంలో చేసిన పొరపాటు ఈసారి చేయమని అండగా నిలబడి ఓటు వేసి గెలిపించి తీరుతామని ప్రజలు ఎక్కడికి వెళ్లినా తెలుపుతున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు.బాబు షఉరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... 16,43 డివిజన్లు చిల్డ్రన్స్ పార్కు, పెద్ద బజారు తదితర ప్రాంతాల్లో టీడీపీ - జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి బుధవారం ఆమె పర్యటించారు. డివిజన్ల నాయకులు బాణాసంచా కాల్చి... శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లలోని ప్రతీ ఇంటిలోకి వెళ్లి...టీడీపీ



ప్రచారం చేస్తున్న నారాయణ సతీమణి

గెలుపుకి...నారాయణ విజయానికి ప్రతీ ఒక్కరూ కషి చేయాలని రమాదేవి కోరారు. నేను నారాయణను గెలిపించాలని ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థించనప్పుడు...అమ్మా...2019లో వైసీపీకి ఒక్క ఛాన్స్ ఇచ్చి తప్పు చేశాం...ఈ సారి అలాంటి తప్పు చేయం...ఖచ్చితంగా నారాయణ సార్‌నే గెలిపించుకుంటామని అని ముస్లింలు చెప్పిన మాటల్ని...రమాదేవి మీడియా ముందు హిందీలోనే వివరించడం అందరిని ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఏ డివిజన్ కెళ్లినా టీడీపీ ప్రభుత్వానికి అపూర్వ స్పందన వస్తుందన్నారు. నారాయణ చేసిన అభివద్ధిని ప్రజలే నాకు తెలియజేస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మా...మీరు పండుగ పూట మా ఇంటికి వచ్చారు...అరెసి తిని...హ్యాపీగా ఉండండి...ఈ సారి గెలిచేది నారాయణ సారే అని అనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని...నారాయణ భారీ మెజారిటీ తో విజయం సాధించడం అధ్యమని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీ అభివద్ధి ఒక్క నారాయణకే సాధ్యమన్నారు. ప్రజలే మేము గెలిపిస్తామని చెబుతుండడంతో...ఇంకా దగానంకుంపోతుంన్నారుం.... ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-నెల్లూరు

అన్నిదానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఎన్‌జిఓ హోంలో జిల్లా యంత్రాంగం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మేయర్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణను పురస్కరించుకుని అంబేద్కర్ స్ఫూర్తి దశదిశలా చాటేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ మాట్లాడుతూ సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా మూడోరోజు జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ సేవలకు మనం ఇచ్చే నిజమైన నివాళి సేవా కార్యాక్రమాలు నిర్వహించమే అన్నారు. నగర మేయర్ పోట్లూరి స్రవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ సామాజిక సాధికారతకు పెద్దపీఠ వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. విజయవాడ నలువైపులా ఏ దిక్కున చూసిన కనపడేలా 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు రూపాన్ని ఏర్పాటు చేయడంతో ఆ విగ్రహాన్ని చూసిన వెంటనే మనసులో ఆయన స్ఫూర్తి, దేశానికి చేసిన సేవలు గుర్తువస్తాయన్నారు. ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా భావితరాలకు ఆయన స్ఫూర్తి తెలిసేలా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పల్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఫ్లెక్సీలో సంతకాలు చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత విశేషాలపై ఎగ్జిబిషన్లు

విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిన న్యాయ మహాశిల్పాన్ని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్న నేపథ్యంలో నగరంలో అంబేద్కర్ జీవిత విశేషాలపై ఫొటో, బుక్ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సమతా సంకల్పం (జన్ బాగీదరి) కార్యక్రమంలో భాగంగా నాల్గో రోజు గురువారం ఉదయం 9 గంటల నుంచి ఆర్టీసీ బస్టాండులో, మధ్యాహ్నం 4 గంటల నుంచి చిల్డ్రన్స్‌పార్కులో అంబేద్కర్ జీవిత విశేషాలు, రాజ్యాంగ నిర్మాణం, రచనలు, దేశానికి చేసిన సేవలను అందరికీ తెలిసేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఫోటో, బుక్ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జేసీ చెప్పారు. నగరంలోని ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్లను తిలకించి భావిభారత పౌరులకు అంబేద్కర్ స్ఫూర్తి తెలపాలని, అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబుపై నల్లపరెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-విడవలూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విమర్శించడంపై కోవూరు ఎంఎల్ఎ నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. మండలంలోని పార్లపల్లిలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొదట పార్లపల్లి గ్రామంలో పలు అభివృద్ధి



కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసి అనంతరం ఆయన జగన్మోహన్ రెడ్డి రూ.25 లక్షలకు పెంపు చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పూండ్ల అచ్యుత్ రెడ్డి, నవీన్ రెడ్డి, కొండూరు వెంకటసుబ్బా రెడ్డి, కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, ఎంపిపి భవానమ్మ, పార్లపల్లి నాయకులు, అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.